JET16-1-TE

# కష్టకాలంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? కార్యక్రమం-1.

**అనౌన్సర్:** ఈ రోజు జాస్ ఆంకర్ బర్గ్ షో లో జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరుగుతాయి. ఈ రోజు ఆరోగ్యంగా ఉంటే, రేపు మీకు మరణాంతకమైన వ్యాధి ఉన్నదని డాక్టర్ చెప్పవచ్చు. విపత్తులు, వాతావరణం, నేరాలు, రోగాలు మన జీవితాల్ని ఒక్క క్షణంలో మార్చివేయ గలవు. అలాంటప్పుడు దేవుడు ఎక్కడున్నాడని ప్రజలు అడగవచ్చు. వీళ్ళు, వారికంటే ఎక్కువ బాధలు అనుభవించిన వారి వద్దనుండి జవాబులను కోరుతున్నారు. ఈ రోజు, ఇలాంటి ఇద్దరి కథనాల్ని వినండి.

జాని ఎరిక్సన్ టడా. పదిహేడేళ్ళ వయసులో ఈత కొడుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగి పక్షవాతం వచ్చింది. గత యాభై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే కూర్చుని ఉన్నది. దానిపైన, చాతి కేన్సరు రాగా ప్రతీదినం విపరీతమైన నొప్పితో బాధపడుతుంది. మూడి బైబిలు ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డా. మైకేల్ ఎస్లె కి భరించలేనంత వీపు నొప్పి రావడంతో ఆపదవికి రాజీనామా చేశాడు. చాలా సార్లు ఆపరేషనులు చేసి. డిస్క్ లన్నిటినీ డాక్టర్లు పూర్తిగా తొలగించి వేసి, ప్రాణాలు కాపాడేందుకు వెన్నెముకలోని ఎముకలన్నిటినీ కలిపారు. ఇప్పుడు బ్రెంట్ వుడ్, టేనేస్సీ లో బైబిలు సంఘములో ప్రధాన పాస్టరుగా పనిచేస్తున్నాడు కానీ, విపరీతమైన నొప్పితో బాధపడుతున్నాడు. వీరిద్దరూ. కష్టాల్లో దేవుడు ఎక్కడ ఉన్నాడనే ప్రశ్నకు ఈ రోజు జవాబిస్తారు. ఈ ప్రత్యేక జాస్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. నా పేరు జాస్ ఆంకర్ బర్గ్ ఈ కార్యక్రమమును చూస్తునందుకు వందనములు. మీరు విన్నట్లుగా జాని ఎరిక్సన్ టడా, డా. మైకేల్ ఎస్లె లు

నేడు మన అతిదులుగా వచ్చారు. జీవితంలో ఆశ్చర్యకార్యాలు జరుగుతాయనే మాటతో కార్యక్రమం ప్రారభిస్తున్నాం. మా స్నేహితుడైన ఒక పాస్టరు ఒక సభలో ప్రసంగించేందుకు వెళ్లి, చక్కని ప్రసంగం చేశాడు. ఆ తరువాత రాత్రి భార్యను ముద్దుపెట్టుకుని గుడ్ నైట్ చెప్పి పడుకున్నాడు. ఉదయాన్నే ఆమె లేచి చూస్తే చనిపోయి ఉన్నాడు. ఆశ్చర్యాలు!

టెక్నోలజీలో సామర్థ్యం కలిగిన నా స్నేహితుడు ఒకడు కంప్యూటర్ కంపెనీలో ఉన్నత ఉద్యోగంలో ఉన్నాడు. పెద్ద సంపాదన, భార్యా బిడ్డలున్నారు. ఉన్నట్లుండి, ఆశ్చర్యకరంగా, ఒక కాలు, చేయ్యిపడిపోయి, మెదడు సరిగా పనిచెయ్యకుండా పోయింది. ALS వ్యాదిన పడిన స్నేహితురాలికి మా అమ్మ రెండేళ్ళు సెవచేసింది, స్నేహితురాలు చనిపోయిన తరువాత పాతిపెట్టి మా అమ్మ చెకప్ చేయించుకోడానికి డాక్టర్ వద్దకు వెళ్ళింది. అమ్మకు ALS ప్రారంభ మయిందని డాక్టర్ చెప్పాడు. తర్వాతి రెండు సంవత్సరాలలో తన జీవితమేలా ఉంటుందో అనే సంగతి ఉన్నట్లుండి అమ్మకు స్పష్టంగా తెలిసింది, ఆశ్చర్యాలు.

ఒక రోజు శుభవార్తను చెప్పలేనని డాక్టర్ అనడం మీలో  పలువురు వినే ఉంటారు. తర్వాత మీకు వచ్చిన వ్యాధిని గురించి డాక్టర్ చెబుతాడు. మీరు ఆశ్చర్యంలో పడిపోతారు. ఏం చెయ్యాలనేది కూడా తోచదు. మీ బిడ్డ చనిపోయిందేమో, భర్త విడిచివెల్లడమో. మానసికమైన బాధ, విపరీతమైన వేదన.

నేటి మన అతిధులు కూడా అనేక రకాల బాధలను అనుభవిస్తున్నారు. జాని ఎరిక్సన్ టడా తన పదిహేడేళ్ళ వయసులో పక్షవాతం వ్యాధి బారిన పడింది. అప్పట్నుంచి, ఆ చక్రాల కుర్చీలోనే ఉన్నది. ప్రతి రోజూ విపరీతమైన నొప్పి వేధిస్తున్నది. ఐతే, ఆమె ముఖంపైన చిరునవ్వు ఆశ్చర్యం కలిగిస్తుంది. మైకేల్ ఎస్లె, మూడి బైబిల్ ఇన్స్టిట్యుట్కు అధ్యక్షుడు. ఈ దేశంలోని సుప్రసిద్ధ ప్రసంగీకులలో ఒకరు. ఉన్నట్లుండి అతనికి వీపు నొప్పి

మొదలైంది. దాన్ని గురించి ఈయనే చెబుతారు. వీపు నొప్పివలన అధ్యక్షపదవికి రాజీనామా చెయ్యాల్సి వచ్చింది.

మైకేల్, మొదట మీతోటి ప్రారంభిద్దాం. ఎందుకంటే జీవితంలో ఆధారాలన్నీ కూలిపోయినప్పుడు ప్రజలు ఏంచేస్తారని మీరు ఇక్కడ అడుగుతున్నారు. మీ భర్త సహాయ పడలేడు. డాక్టర్లు సహాయపడలేరు. లాయర్లు, మీ సంఘ సభ్యులు మీకు సహాయపడలేరు. ఇప్పుడు మీరెటువైపు తిరగాలి?

**డా. మైకేల్ ఈస్లీ :** జాస్, 2000 సంవత్సరంలో చిన్నగా మొదలైన నొప్పి విపరీతంగా పెరిగింది. వీపు ఎముకలను క్షీనింప చేసే వ్యాధి. పరీక్షల తరువాత వెన్నెముకలో వ్యాధి ఉన్నదని నిర్ధారించారు. ఈ వీపు నొప్పి వచ్చిన తరువాత, షెల్ఫ్ నిండుగా మందులను కొనిపెట్టుకునే వాణ్ణి. వీటిల్లో ఎక్కువ భాగం మదుల్ని వాడుతూ, ఎప్పుడూ తల తిరుగుడు, మైకం. మందులు వాడినా నొప్పి తగ్గనే లేదు. వర్జీనియా లోని మా చిన్న ఇంటిలో నేను చెప్పిన మాటను ఎన్నడు మరిచిపోలేను. విపరీతమైన నొప్పితో ముఖంపైన కారుతున్న కన్నీళ్లు. ఎందుకు ప్రజలు ఆత్మహత్య చేసుకుంటారో ఇప్పుడే అర్ధమయిందని షిండే తో చెప్పాను. వంతెనపై నుండి దూకాలని అనుకున్నాను. ఆలా దూకాను గాని ఆ ఆలోచన మనసులో మెదిలింది. నిజం ఇలాంటి చీకటి సొరంగంలోకి వెళ్ళినప్పుడు, మనతో, నేను, దేవుడు, ఆ బాధలు మాత్రమే ఉంటాయని మా ఇద్దరి స్నేహితుడు ఒకరు చెప్పాడు. ఆధారాలు కూలిపోయినప్పుడు మీ విశ్వాసం వాస్తవ మౌతుంది. లేదా ఎటు తిరగాలో తెలియదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఊ. దీన్ని వివరించమని మీరు ప్రభువును అడగలేదు. ఐతే, ఈ నొప్పితో ఎలా జీవించాలని మాత్రం అన్నారు. మీకు జవాబు దొరికిందా?

డా. మైకేల్ ఈస్లీ :   ఎందుకీ నొప్పి అని అప్పుడు గాని, ఇప్పుడు గాని అడగలేదు. నేను నరకానికి పాత్రున్ని. దేవుని శిక్షకు పాత్రున్ని. నాకు తెలిసిన లేఖనాల్లోంచి దీన్ని గ్రహించాను. ఐతే నేను "చూడు, ప్రభువా! ఇలాంటి నొప్పితో నేనెలా జీవించాలి?" ఇతరుల్ని దూషించకుండా ఎలా ఉండగలను? కరుణ చూపగాలనా? నీవు కోరుతున్నాట్లు ఉండాలంటే నేనేం చెయ్యాలని అడిగాను. హెబ్రీ నాలుగవ అధ్యాయము నాకు ఓదార్పు నిచ్చింది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:ఊ దీన్ని చదువుతాను. మీరు ఈ వచనాన్ని వివరించండి. సరేనా? మీకు నచ్చిన వచనాలలో ఇది కూడా ఒకటని చెప్పారు. హెబ్రీ 4:14-16. ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము. దీనిని వివరించండి.

డా. మైకేల్ ఈస్లీ :   మొదటిగా, ప్రద్ధాన యాజకుడు మన కోసం ప్రార్ధిస్తాడు. మత విషయాలలో మన నేపధ్యం ఎలా ఉన్నప్పటికినీ, దేవుని గురించి తెలిపే లేక తెలుపని సంస్కృతిలో మనం పెరిగినా, మనందరి హృదయాల లోనూ దేవునితో మాట్లాడాలనే కోరిక తప్పకుండా ఉంటుంది. ఆయన్ను కలుసుకోగాలమని గ్రహించాలి. మనకొక మధ్యవర్తి అవసరమని హెబ్రీ పత్రికలోని ఈ వచనం తెలియచేస్తున్నది. మనకొక ప్రధాన యాజకుడు ఉన్నాడు. ఆయన పూర్తిగా దేవుడు, పూర్తిగా మానవుడు. ఇది గొప్ప ఆలోచన. ఐతే దీనిలో ముఖ్యాంశము ఏమనగా, మనమెక్కడి నుంచి వచ్చామో ఆయనకు తెలుసు. ఎందుకంటే ఆయన మనతో

సహానుభవము కలిగి ఉన్నాడు. కనుక మనం ఊహించలేనంత అధికంగా మన బాధల్ని వ్యాధుల్ని అర్థం చేసుకున్న వ్యక్తి ఒకడున్నాడు.

కనుక, మొదట ప్రధాన యాజకుడు. రెండవది, యేసు క్రీస్తును, యేసు క్రీస్తును మాత్రమే విశ్వసించినప్పుడు మనం దేవునిపై ఏ నమ్మకాన్ని బలంగా నిలుపుకోవాలి? ఆయన జీవించి, మరణించి మృతులలోనుంచి లేచాడని నమ్మాలి. యేసు క్రీస్తును నమ్మిన వారందరికీ నిత్య జీవం లభిస్తుందని వాగ్దానం చేయబడింది. ఇది మనల్ని నిలిపే బలమైన రాతి వంటిది. కనుక అనుభవం నాకెలాంటి సంగతుల్ని చెబుతున్నా, నేను నమ్మిన దాని వద్దకు వెనక్కెళ్లాలి. ఈ యేసును గురించి లేఖనం యేమని చెబుతున్నది? దేవునికీ మనకు మధ్య వారధిగా మనపై కృప కలిగి ఉన్నాడు. ఆయనవైపు తిరగొచ్చు.

ఈ రెండు సంగతులు, కృపా కరుణలు, ఎంతో ముఖ్యమైన సంగతులు. మనం శిక్షకు అర్హులమై ఉండగా దేవుడు కృప చూపించాడు. ఎవ్వరము, ఇతరులకంటే మంచివారం కాము. అందరం శిక్షకు పాత్రులమే. ఇతరుల కంటే మనం మేలైన వారమని అనుకుంటాం. మనం మేలైన వారం కాదు. అనర్హులమైన మనకు కృప లభించింది. మనం అర్హులం కాము. కృపను సంపాదించలేము, ఇతరులకంటే మెరుగుగా ఉండలేము. మన శిక్షను ఆపడం, నిరోధించడమే దేవుని కృప. పోలీసు ఆఫీసర్ మిమ్మల్ని, లేక నన్ను ఆపాడు. మిమ్మల్ని ఆపే అవకాశమే ఎక్కువ. “అతివేగంగా వెళ్తున్నారు” అన్నాడు. మీరు “నిజమే” అన్నారు. అతడు “ఈ సారికి వదిలేస్తున్నాను” అన్నాడు. చట్టం మీరేదైనా తప్పు చేస్తే శిక్ష విదిస్తుంది, అపరాధం కట్టాలి అంటుంది. ఐతే కృప న్యాయ తీర్పును ఆపి, “నీకు శిక్ష విధించనని” చెబుతుంది.

యేసుకు మనతో సహానుభవమున్నందున, మన కష్టాన్ని అర్థం చేసుకుని, మనకు రావాల్సిన శిక్షను తొలగించి మనపై తన కృపను కుమ్మరించగలడు. ఈ కృప మోతాదు పెద్దది. కృప నాకెంతో సహాయపడింది.

జాస్, పరిస్థితిని వివరించింది. క్రీస్తుకు దగ్గరయ్యాను. యేసు అన్నిట్టినీ అర్థం చేసుకుంటాడు. ఆయన పూర్తిగా అర్థం చేసుకోని భాద ఏదీ నా శరీరంలో ఎన్నడూ ఉండదు. ఆయనకు తెలుసు. అక్కణ్ణుంచి, కృప, కరుణల కోసం ప్రార్థిస్తాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఊ. దీనిని ఇంకొంచం వివరంగా చెప్పండి. ఆయన సానుభూతి చూపిస్తాడు, కష్టాన్ని అర్థం చేసుకుంటాడు. దీన్ని ఇంకొంచం వివరంగా చెప్పండి.

**డా. మైకేల్ ఈస్లీ :** ఊ. గ్రీకు పదాలు, సానుభూతి, సహానుభావం – రెండిటినీ తెలుగులో కలిపివేస్తుంటాం. ఇది నిజంగా బాధను పంచుకోవడం, మనం అనుభవించే బాధలకంటే అధిక బాధను అనుభవించాడు. ఇక్కడ మనుషులు అనుభవించే ప్రతి బాధ, నిరాశా నిస్పృహలు హృదయ వేదనలన్నిటి గురించి యేసు క్రీస్తుకు ముందే తెలుసు ఆయనకిది క్రొత్త కాదు. ప్రజలంతగా కష్టపడతారని నాకు తెలియదనడు.

యేసు క్రీస్తు కల్వరి సిలువపై వేలాడుతున్నప్పుడు, ఆయనపై దేవుని కోపాగ్ని రగలడం గురించి, దేవుడు యేసును విడిచివేయడం గురించిన సత్యాలను మానవ మాత్రులమైన మనం అర్థం చేసుకోలేము. “నా దేవా! నా దేవా! నన్నెందుకు చేయి విడచితివి” అని యేసు చెప్పడం గురించి బైబిలులో వ్రాయబడింది. యేసు క్రీస్తు ఎంత ఘోరమైన శ్రమలను శిలువపైన ప్రేలాడుతూ అనుభవించాడో మనం అర్థం చేసుకోలేము. ఐతే ఈ సిలువకాలపు శ్రమలు, మన ప్రధాన యాజకుడు అనుభవించిన ప్రతి శ్రమను, నిరాశా నిస్పృహలను, నిందలను, దూషణలను మనకు సూచన ప్రాయంగా తెలుపుతున్నాయి. యేసు మనల్ని అర్థం చేసుకుంటాడు. మనకోసం దేవుని ముందు ప్రార్థిస్తాడు. ఆయన దేవుడు- మానవుడు. సానుభూతి చూపిస్తాడు. అవసరమైనప్పుడు కృపకోసం ఆయన వద్దకు వెళ్ళగలం. నేను వెళ్ళగలను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:కొన్ని సార్లు మీరు నొప్పితో ఇంటికి వస్తారు. 1-10 స్కేల్ లో ఏది మీకు మంచి రోజు?

డా. మైకేల్ ఈస్లి : నొప్పి 6 కంటే తక్కువ ఉంటే ఒర్చుకోగలను, ఎక్కువ ఉంటే భరించలేను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:సరే, నొప్పి చాలా ఎక్కువ ఉన్నప్పుడు, మీరు ఇంటికి రాగానే సిండీకి తెలుస్తుంది. మీరు బేస్మెంట్ లోని మీ గదికి వెళ్ళిపోతారు. ఈ వచనం ఎలా ఆదరిస్తుంది?

డా. మైకేల్ ఈస్లి : ఆ సత్యాన్ని పట్టుకుంటాను. దేవుని గురించి నేను నమ్మిన సంగతుల్ని నా అనుభవం చెబితే ఒప్పుకోను. నొప్పి దూసుకోచ్చినప్పుడు, నిరాశా నిస్పృహలు ముంచి వేసినప్పుడు, డాక్టర్లు సహాయపడలేకున్నప్పుడు, మీకు చివరిగా మిగిలేది మీరు, దేవుడు, మీ శరీరంలోని నొప్పి మాత్రమే. దేవుడెవరనేది నా అనుభవం నేర్పదనేది నేను గుర్తుచేసుకుంటాను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:ఇది చాలా ముఖ్యాంశం.

మళ్ళీ చెప్పండి.

డా. మైకేల్ ఈస్లి : దేవుడెవరనేది నా అనుభవం చెప్పలేదు. వాక్యం చెప్పగలదు. పశ్చిమ దేశాల్లోను, ప్రపంచంలోను ఉన్న సమస్యల్లో ఇది ముఖ్యమైనది. దేవుడెవరని తెలుసుకునేందుకు అనుభవాన్ని గమనిస్తాం. ఇది అబద్ధం దాన్ని తుడిచిచివేయాలి. మానవభాషలో దేవుని నిర్వచించలేము. దేవుడు ఎవరనే అంశాన్ని ఆయన కార్యాలను, వాక్యం తెలుపుతున్నది. నేను, దేవుడు, బాధ అనే పట్టుపురుగు గూడు ఇది. వాక్యాన్ని ధ్యానించగానే శరీరంలోని నొప్పి తగ్గదు. క్షణంలో నొప్పి తగ్గిపోయి, గొప్ప ఉత్సాహాన్ని కలిగించడానికి

ఇది ఆత్మీయ ఐబోప్రోఫిస్ మాత్ర కాదు. ఐతే ప్రభువు తన వాక్యాన్ని గురించి చెప్పిన మాట సత్యమనే సంగతి నేను గ్రహించాను దానిని నా ఆత్మలో నమ్మితే, అనుదిన జీవితంలో నమ్మలేనా?

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మంచిది. ఇప్పుడు జాని ని అడుగుదాం. సరేనా? గతంలో మీకు జరిగిన విపత్తు గురించి మీ ప్రేక్షకులకు వివరించండి. పదిహేడేళ్ళ వయసులో మీరెంతో అందంగా ఉండేవారు, ఔనా? తర్వాతేమయింది? ముఖ్యంగా, ఎక్కువ బాధల్లో, నొప్పిలో ఉన్న ప్రజలతోటి మీరు మాట్లాడాలి.ఎక్కువ శ్రమలతో నొప్పితో బాధపడుతున్న తమ జీవిత భాగస్వాములు. దీన్ని గురించి మన అతిదుల్ని యేమని అడుగుతారో తెలుసుకొమ్మని నేను మా ఆఫీస్ ఉద్యోగులకు చెప్పాను. ఆ నాలుగు ప్రశ్నల్ని వినండి. ఈ నొప్పి ఎప్పుడు ఆగుతుంది? ఈ నొప్పి ఎప్పుడు ఆగుతుంది? ఈ నొప్పి ఎప్పుడు ఆగుతుంది? నొప్పి ఎప్పుడు ఆగుతుంది? నొప్పి ఎప్పుడు ఆగుతుంది? మీరు తెలుసుకోదలిచింది ఇది ఒక్కటే.

తమ కష్టాన్ని కాక, మరి దేన్నీ దేవుని వద్ద నుండి తెలుసుకోదలచని ప్రజలు అనేకులున్నారు. మీరు రెండేళ్ళు కష్టపడ్డారు. బైబిలు వచనాల్ని ఎవరైనా చెప్పడం మీకు నచ్చదు. ఔనా? ఆ నేపధ్యాన్ని చెప్పండి. ఏం జేరిగిందో చెప్పండి. ఆ కథ చెప్పండి. “మీరేం చెప్పినా నేను లెక్క చేయననే వారికి మీరే సలహా ఇస్తారో చెప్పండి”

**జొని ఎర్కసస్ తడ:** చిన్నప్పుడు, నేను రకరకాల ఆటలు ఆడుతూ తెగించి ఎన్నో పనులు చేస్తుండే దానిని. ఒక సారి ఎక్కువ లోతు లేని నీళ్ళలోకి, పైకి వస్తాననుకుని తల క్రిందులుగా దూకాను. పైకీ రాలేదు. నా తల క్రింద ఇసుక దిబ్బకు గుద్దుకుంది. నా పుర్రెకు దెబ్బ తగిలింది, వీపు ఎముకలు నొక్క బడి, నా వెన్నెముక విరిగి పోయింది. ఏమాత్రం కదల్లేక నేను నీళ్ళలో బోర్లా పడి ఉన్నాను. ఐతే, నీళ్ళలో నా ప్రక్కనే ఈదుతున్న నా సోదరి నేను కదలకుండా బోర్లా పడి ఉండటం చూసింది. విచిత్ర మేమంటే ముందు రోజు రాత్రి నేను నా జుత్తుకు పెరొక్సైడ్ రంగు రాసాను. నా తెల్లటి జుత్తు నీటిపైన తేలడం నా సహోదరి గమనించింది. ఆమె నేను బోర్లా పది

ఉండటం గమనించి త్వరగా నా వద్దకు వచ్చి నన్ను నీటిలో నుండి బైటకు లాగింది. నీటిని ఊస్తూ ఊపిరందక నేను కొట్టు మిట్టాడుతున్నాను.

నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. swim suit తీసేశారు పుర్రెలో బోల్టులు బిగించారు. Stryker fram మీద canvas పడకలో traction లో పడుకో బెట్టారు. ఇలాంటి పనులన్నీ చాలా వేగంగా జరిగిపోతున్నాయి. ఐతే ఉన్నట్లుండి, జాని, నీ వెన్నెముక విరిగిపోయింది. నీవికపైన చేతులతోటి ఏపనినీ చేయలేవు. ఎన్నడు నడువలేవని డాక్టర్లు చెప్పిన వెంటనే, నేనెంతో దిగులుతో కృంగుదలలోకి వెళ్లాను. ఎన్నడూ, నడవలేను, కోకోకోలా సీసాను పట్టుకోలేను, తల దువ్వుకోలేను, పండ్లు తోముకోలేను – అనే మాటలకు అర్థం తెలియనంతగా మెదడు మొద్దుబారిపోయింది. ఆత్మ హత్యా చేసుకోవాలనే కోరిక నాలో పెరిగింది. రాత్రుళ్ళు మంచంలో పడుకుని, తలను వేనకకు ముందుకు వేగంగా వంచుతుంటే ఎప్పుడో ఒకప్పుడు వెన్నెముక విరిగిపోయి చనిపోతాను అనుకున్నాను. చనిపోకపోతే, నా పరిస్థితి మరింత క్షీణించిపోతుంది. నాలో ఒంటరితనం.

హెబ్రీ పత్రిక చివరి భాగంలోని వచనాల్ని మైకేల్ చెదవగా విన్నాను. దేవుణ్ణి నమ్మాలనే ఆశ నాలోనూ ఉన్నది. ఐతే, తనను గురించి బైబిల్లో చెప్పుకున్న దేవుడు ఈయనే ఐతే, నా విపత్తులో కూడా ఈయన హస్తం ఉండి తీరాలి, అలాంటప్పుడు ఈయనను ఎలా నమ్మడం?

ఐతే, ఒక రాత్రి నేను అధికమైన నిరాశా నిస్పృహలతో నొప్పితో, ఎంతో కృంగిపోయి పడుకుని ఉన్నాను. ఎందుకో గాని మైకేల్ నాతో చెప్పిన ఈ యేసు క్రీస్తును గురించి ఊహించుకోవడం ప్రారంబించాను. నేనున్న హాస్పిటల్ వార్డు తలుపులో నుండి వచ్చి, నిద్రిస్తున్న ఇతర రోగులను దాటి నావద్దకు వస్తున్నట్లుగా ఊహించాను. ఆయన నా బెడ్ ప్రక్కకు వచ్చి నిలబడినట్లు అనిపించింది. ఊహించుకున్నాను. కనిపించలేదు. మంచం ప్రక్కన gaurd

railను ఆయన నెమ్మదిగా క్రిందికి దించుతున్నాడు. నా బెడ్ పై నా ప్రక్కనే కూర్చుని నకళ్ళలో పడిన వెంట్రుకలను తొలగించినట్లుగా అనిపించింది తరువాత ఆయన తన అరచేతిని నాకు చూపిస్తూ, “జాని! నీకోసం మరనించెంతగా నేను నిన్ను ప్రేమిస్తే, ఈ కష్టంలో కూడా నన్ను నమ్మవచ్చునని తెలియదా?” అన్నాడు.

దానితో, హెబ్రీ నాల్గవ ఆదాయములో ఉన్న వచనంలోని భావం నాకు పూర్తిగా అర్ధమయింది. నాకొక ప్రధాన యాజకుడు ఉన్నాడు. నాకు దేవుడు ఉన్నాడు, బైబిలులోని దేవుడు ఎక్కడో దూరంగా పర్వత శిఖరంపైన కూర్చుని చేతి వెళ్ళను కదిలిస్తూ, నా బాధనూ, కష్టాన్ని గురించి ఏమాత్రం పట్టించుకోకుండా కూర్చునే వాడు కాదు. లేదు. మా బాధను పూర్తిగా అర్ధం చేసుకున్నాడు. ఇతరులెవ్వరూ వెళ్ళలేని చోటికి యేసు వెళ్ళగలడని గ్రహించాను. ఏ డాక్టరూ వెళ్ళలేని చోటికి, ఏ కౌన్సిలర్ వెళ్ళలేని చోటికి ఏమందు వెళ్ళలేని చోటికి వెళ్ళగలడు. మీరు నేనూ హృదయాల్ని తెరిచి ఆయన్ను లోనికి రానిస్తే మన జీవితాల్లో ఆయన సంకల్పాన్ని చూడగలం. అది కేవలం ఒక్క క్షణంలో జరిగిపోతుందని అనుకోకూడదు. ఐతే, ఆ రాత్రి, “జాని, నీవు నన్ను నమ్మవచ్చు”, అని ఆయన చెప్పినట్లు ఊహించుకున్నాను. సరైన మార్గంలో ఇది మొదటి అడుగు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మీరు రెండు చిత్రాల నిచ్చారు. మొదటి చిత్రం ఏమిటి?

**జోని ఎర్కసస్ తడ:** ఇదిగో, నేను దాన్ని ఆసుపత్రిలో ఉన్నప్పుడు బొగ్గును ఉపయోగించి గీశాను. బొగ్గు పెన్సిల్ను దంతాల మధ్య బిగించి పట్టుకుని రాయడం, గీయడం నేర్చుకున్నాను విపత్తుకు ముందు నేను బొమ్మల్ని గీసేదాన్ని. భయంకరమైన వేదనను తెలిపే ఈ చిత్రాన్ని నేను గీసినప్పుడు “ఓ దేవా! ఇదేనా, నా జీవితం? నేను చనిపోయే దాకా ఇదే విధంగా జీవించాల్సిందేనా?” అనే బాధను దేవునికి తెలపాలని అనుకున్నాను. దీన్ని చూస్తున్న ప్రేక్షకుల్లో అనేకులు, నిరాశా నిస్పృహల గుంటలోనుంచి “ఓ దేవా! ఇదేనా నా జీవితం? అని ప్రశ్నిస్తున్నారని తెలుసు. మీ మెదడుకు గాయమయింది. ఒంటరితనంలో ఉన్నారేమో, మానసిక

వ్యాధి, ఒకవేళ మీ బిడ్డ తీవ్రమైన అవిటితనంతో పుట్టిందేమో. మిమ్మల్ని భర్త వదిలేశాడెమో. మీకు మరనాంతకమైన వ్యాధి ఉన్నదని తెలిసిందేమో, ఇప్పుడు మీరు, ఇదేనా నా జీవితం? నా వళ్ళ కాదని తలుస్తున్నారు? మైకేల్, నేనూ ఇదే మాటను చెప్పామని ప్రేక్షకులందరూ గ్రహించాలి". నిజానికి ఈ ఉదయం నిద్రలేచి," ఓ దేవా! ఇక నా వల్ల కాదని చెప్పాను. ఐతే, బైబిల్లో నాకు నచ్చిన విషయం, అది ఆశాభావాన్నిస్తుంది". రకరకాల వచనాలు ప్రోత్సహిస్తున్నాయి, "నన్ను బలపరచు క్రీస్తు నందు నేను సమస్తమును చేయగలను" అనే ఫిలిప్పీ 4:13 వచనాన్ని పట్టుకున్నాను. సమస్తాన్ని నేను యేసు క్రీస్తు ద్వారా చెయ్యగలను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఈ చిత్రం నన్ను కలకాలం వేదిస్తుంటుంది. ఔను ఇంకా రండవ చిత్రం సంగతేమిటి?

**జోని ఎర్క్సస్ తడ:** సరే, ఈ రెండవ చిత్రం. ఈ రెండవ చిత్రాన్ని నేను గీయలేదు. నేను ఆసుపత్రిలో నుంచి వచ్చిన తరువాత నా స్నేహితుడు గీసి ఇచ్చాడు. నేను జీవితపు ఫాజిల్ను సరిచేయడానికి ప్రయత్నిస్తుండటం చూచిన అతడు "జాని, జీవితాన్ని ఒక క్రమంలో ఉంచుకోవాలని అనుకుంటున్నావు. అన్నీ హెతుబద్ధంగా ఉండాలి అన్నావు. నీ జీవితానికి అర్థం తెలియాలని అనుకుంటున్నావు. ఐతే ఒక సంగతి. ఫాజిల్ లో కనబడుకుండా పోయిన ముక్కలు నిత్యత్వానికి అవతలి వైపున మాత్రమే దొరుకుతాయి అన్నాడు. అతడు గీసిన ఆ బొమ్మ ను పరీక్షించినప్పుడు, దేవుడు నాకీ కష్టాన్ని ఎందుకు కలిగించాడో తెలుసుకుని, ఫాజిల్ ముక్కల్ని ఒక క్రమంలో ఉంచడమే జ్ఞానం కాదని గ్రహించాను. జ్ఞాన మనగా, ఫాజిల్ ముక్కల్ని సరిగా అమర్చలేక పోయినా సరే దేవుని విశ్వసించడం. మరో వైపున జీవితం సరిగా ఉంటుంది." ఆ నిరీక్షణన నన్ను

బ్రతికిస్తున్నది ఎలాంటి కారణం లేకుండా వచ్చిన ఈ పక్షవాతానికి కారణాన్ని తెలిపే తాళాన్ని దేవుడు తప్పక ఇస్తాడనే నమ్మకం. ఆ రోజు కోసం లేచి ఉన్నాను దాని కోసం కాచుకున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్, దుర్వార్తను వినిన కృంగుదలలోంచి ప్రజలెలా బైట పడాలనే అంశాన్ని చర్చిస్తున్నాం. ఒక రోజు మీరు భార్యతో సోఫాలో కూర్చుని ఉండగా కళ్ళలోంచి నీరు కారిపోతున్నదని చెప్పారు. ఐతే, ఆమె చెప్పిన మాటతో మీరు దుఃఖం లోంచి బైట పడగలిగారు ఆమె ఏమన్నది?

**డా. మైకేల్ ఈస్లీ :** ఎందుకు ఆత్మ హత్య చేసుకుంటారో నాకు అర్ధమైందని సూచన ప్రాయంగా చెప్పి, ఎలా ఆత్మ హత్య చేసుకుంటారన్నాను. ఎందుకంటే నా భార్య నా నొప్పిన తగ్గించేందుకు ఏమీ చేయలేక పోతున్నది. ఆమె జవాబు చెప్పేందుకు ముందు, మూడు నాలుగు నిమిషాలు ఆగింది. కొద్ది సెకన్లు కళ్ళు మూసుకుని అలాగే కూర్చుని ఉన్నది. ఆ తర్వాత కళ్ళు తెరిచి చూసి ఈ రోజు వరకు దేవుడు నాపట్ల నమ్మకంగా ఉన్నాడు. రేపెందుకు నమ్మకంగా ఉండడు అన్నది. అది, "సరే, ఎస్లె ధైర్యం తెచ్చుకో, భయపడకు, ఈ గుంటలో కూరుకునిపోకు, ఇది నిష్ప్రయోజనం". అని నన్ను నేను ప్రోత్సహించుకోడానికి ఇది నాకు సహాయపడింది. ఆ కృంగుదలలోంచి బైట పడటానికి ఇలాంటి అనేక సందర్భాలు నాకు ఎంతగానో సహాయపడినాయి.

**జోని ఎర్కసస్ తడ:** చూడండి. మైకేల్, నాక్కూడా ఇలాంటి అనుభవమున్నది. మీకు సత్యాన్ని చెప్పేందుకు మా ప్రక్కన సిండి ఉన్నది. ప్రజలు కష్టాల్లో బాధల్లో ఉన్నప్పుడు, ప్రజలు ఒంటరి తనంలో కృంగి పోతున్నప్పుడు, వారికి సత్యాన్ని తెలిపేందుకు ప్రక్కన ఒకరు ఉండటం ఎంత అద్భుతం! నేను ఆస్పత్రిలో ఉన్నప్పుడు క్రైస్తవ స్నేహితులు నా పడక వద్దకు పిజ్జాను తెచ్చి ఇస్తుండే వారు. డోనట్స్ తీసుకు వచ్చి ఇచ్చేవారు. నా పక్షవాతపు వ్రేల్లకు నైల్ పోలిష్ తెచ్చేవారు. నాముఠికి జుట్టును దువ్వేవారు. యేసు చేతులే ఈ ప్రజలు.

ప్రజలు బాధల్లో ఉన్నప్పుడు, ఒంటరిగా బాధపడకూడదు కష్టాల్లో ఉన్నవారు ఒంటరిగా బాధపడటం దేవుని ఉద్దేశం కాదు. అందుకే దేవుడు ఆత్మీయ సమాజాన్ని సృష్టించాడు. అందుకే సంఘాన్ని సృష్టించాడు. బాధల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు దగ్గరలేసే క్రైస్తవులున్నారు. మీరెంతో ప్రయత్నిస్తేనేగాని, "నాకు సహాయం కావాలని అడగలేక పోవచ్చు. ఐతే అడగడం మంచిది. అనగా, నాకు దేవుని వద్ద నుండే కాదు, దేవుని ప్రజల వద్ద నుండి కూడా సహాయం కావాలని సహాయాన్ని అందుకోడం మంచిది". మీకష్టాల్లో దేవుడు తప్పకుండా మీకు తోడుగా ఉంటాడు. ఆయన గాయపడ్డాడు మీ బాధల కొరకు ఆయన గాయపడ్డాడు. మీపైన కృప చూపించే ప్రధాన యాజకునిగాను, తండ్రి ఎదుట మీకు ఉత్తర వాదిగాను, మీ కొరకు వాదించే వ్యక్తిగాను మీపైన తన కృపను కుమ్మరిస్తూ, శాంతిని, శక్తినీ అందిస్తున్నాడు. విశ్వాసంలో అడుగువేస్తే చాలు, ఆ విశ్వాసం ఆవగింజంత చిన్నదిగా ఉన్నా, ఎంత చిన్నదిగా ఉన్నా గొప్ప అద్భుతం జరుగుతుంది. మీరు కొంచం స్థల మిస్తే ఆయన అధికంగా ఆక్రమిస్తాడు. మీరు వేసిన విశ్వాసపు అడుగును బట్టి మీలో ఆశాభావాన్ని ప్రోత్సాహాన్ని పెంచుతాడు. కొంచం ఆలస్యమైనా తప్పక జరుగుతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్, దీన్ని ముగించండి. మేము చెప్పిన మేము చెప్పిన సంగతుల ప్రకారం చేసిన వ్యక్తికి మీరివ్వదలచిన సలహా ఏమిటి? ఎలా ప్రారంభించాలి?

**డా. మైకేల్ ఈస్లి :** మీరు చివరి దశకు రావాలి. మీకు సహాయం అవసరమని గుర్తించాలి. మీకెవరైనా సహాయపడాలి. జాని చెప్పినట్లుగా, మనకు సహజంగానే సహాయపడే గుణముంటుంది. సమస్తాన్నీ కలిగి ఉన్నవారు ఈ మాటను ఒప్పుకోరు. కొందరికి ఇతరుల సహాయాన్ని కోరడం చాలా కష్టంగా ఉంటుంది. క్రీస్తు వైపు తిరగండి, ఆయన ప్రధాన యాజకుడు మనుషులు చాలా పనుల్ని సక్రమంగా చెయ్యగలరు. ఐతే ఎవరూ తొంగి చూడలేని మన మనసులోతుల లోపల, హృదయాలు తొలగించలేవు గాని, క్రీస్తు ప్రేమ తొలగించ గలదు.

ఆయనే ప్రధాన యాజకుడు. మనకోసం విజ్ఞాపన చేయువాడు. విశ్వాసంతో ఆయన వైపు తిరిగితే సహాయ పొడగలడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** __:కార్యక్రమంలో మొదటి ఎపిసోడును ప్రారంభించాము. జాని, మైకేల్ ల కృంగుదలను, నిరాశా నిస్పృహలను దేవుడెలా పోగొట్టాడో చెప్పమని వచ్చే వారం అడగబోతున్నాను. ఎందుకంటే దేవుడు చేసిన సహాయాన్ని గురించి మీరు చెప్పారు గాని కొన్ని సార్లు మీరందరూ కృంగి పోయి, నిరాశా నిస్పృహలలో పడిన సందర్భాలున్నాయి. దేవుడు సహాయం చేశాడు. మీకెలా దేవుని సహాయం లభించిందో చెప్పాలి. సరేనా? అప్పుడేం జరిగింది? కార్యక్రమంను చూస్తున్న వారికీ సంగతులు తెలియాలని అనుకుంటున్నాను. కష్టాల్ని అందరం అనుభవిస్తుంటాం. తప్పక కార్యక్రమాన్ని చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org